అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 06, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :258 | పేజీలు :06

నగర సమగ్రాభివృద్ధికి కృషి

- మంత్రి కొండా సురేఖ
- రూ.కోటి 23 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని దానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించిన మంత్రి

గూగుల్ ద్వారా బ్యాంకు సెలక్షన్

- హైదరాబాదులో ఇల్లు అద్దెకు తీసుకొని చోరీకి స్కెచ్
- రెండు రాష్ట్రాలకు చెందిన ఏడుగురు కలిసి ముఠాగా..
- పోలీసులకు చిక్కిన ముగ్గురు దొంగలు.. పరారీలోనే మరో నలుగురు
- రూ.1.80 లక్షల బంగారం, ఓ కారు స్వాధీనం
- రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంక్ దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

06

రిక్రూట్ కలెక్షన్

లష్కర్, హెల్పర్ల నియామకాల్లో అక్రమాలు

నీటి పారుదలశాఖలో ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం 1,878 పోస్టులకుగాను 1597 లష్కర్లు, 281 హెల్పర్ల కోసం ప్రభుత్వం నుంచి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. వాస్తవానికి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు అభ్యర్థుల జాబితా తయారు చేసి పంపితే అధికారులు పరిశీలించి ఆమోద ముద్ర వేసి ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుంది. కానీ, అలాంటిదేమీ లేకుండానే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగించకుండా కొందరు అధికారులు మీడియేటర్ల ద్వారా వసూళ్లకు తెరలేపడం గమనార్హం. చీఫ్ ఇంజినీర్ చైర్మన్‌గా సెలక్షన్ కమిటీ ద్వారా నియామకాల ప్రక్రియ చేపడుతుండగా కమిటీలో కీలకంగా ఉన్న ఉన్నతాధికారులు తమకు అనుకూలంగా ఉన్న ఉద్యోగులను ఏజెంట్లుగా పెట్టుకొని వారితో బేరసారాలు నడుపుతున్నారు. రిటైర్‌మెంట్‌కు దగ్గరున్న కొందరు ఆఫీసర్లు ఇదే అదునుగా భావిస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లు తెలుస్తోంది. డిమాండ్‌ను బట్టి లష్కర్, హెల్పర్ ఒక్కో పోస్టుకు రూ. 2 నుంచి రూ. 4 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు డిపార్ట్‌మెంట్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- ఒక్కో పోస్టుకు రూ. 2 నుంచి రూ. 4 లక్షల వరకు వసూళ్లు !
- ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతాధికారుల ఇష్టారాజ్యం
- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు లేకుండానే రిక్రూట్‌మెంట్..
- సెలక్షన్ కమిటీ ద్వారా నియామకాల ప్రక్రియ
- కిందిస్థాయి ఉద్యోగులతో ఆఫీసర్ల దందా
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో బయటపడుతున్న అక్రమాల బాగోతం

బార్డర్‌లో హై టెన్షన్!

- ఈనెల 9న రాష్ట్ర బంద్ కు మావోయిస్టుల పిలుపు
- చల్పాక ఎన్ కౌంటర్ మృతులను విషమిచ్చి కాల్చి చంపారని ఆరోపణ
- ఎన్ కౌంటర్ కు ప్రభుత్వం, అధికార పార్టీ నేతలదే బాధ్యతని స్పష్టం
- మరింత అప్రమత్తమైన పోలీసులు
- అలర్ట్ గా ఉండాలని మావోయిస్టుల టార్గెట్లు, అధికార పార్టీ నేతలకు సూచనలు
- ఎల్లుండితో ముగిసిపోనున్న మావోయిస్టుల పీఎల్ జీఏ వార్షికోత్సవాలు

02

తాజా పరిణామాలతో తెలంగాణ, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల సరిహద్దులో ఉత్కంఠ చోటుచేసుకుంది. చల్పాక ఎన్ కౌంటర్, మావోయిస్టుల ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్ జీఏ) వార్షికోత్సవాలు, ఈ నెల 9న రాష్ట్ర బంద్ కు మావోయిస్టుల పిలుపు నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. మావోయిస్టుల టార్గెట్ల జాబితాలో ఉన్న వ్యక్తులతో పాటు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలకు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు. ఈనెల 9 వరకు స్థానికంగా ఉండకపోవడమే మంచిదని కూడా రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఉన్న ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాలోని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలకు పోలీసులు చెబుతున్నట్లు తెలిసింది. శుక్రవారం సరిహద్దులోని చత్తీస్ గడ్ బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు జవానులు గాయపడినట్లు వార్తలు వచ్చాయి. యుద్ధ వాతావరణం నెలకొనడంతో సరిహద్దులో టెన్షన్.. టెన్షన్ నెలకొంది. – అక్షరదర్బార్, వరంగల్

బొగ్గు రవాణా బంద్..!

- న్యాయమైన రేటు కట్టించాలంటూ సమ్మె కు పిలుపు
- కాంట్రాక్టర్ల బొగ్గు లారీల అడ్డగింత
- తాడిచర్ల టూ జెన్ కో కు బొగ్గు రవాణా నిలిపివేత
- ఫలించిన 'అక్షరదర్బార్' కథనాలు

- తీరుపై నిరసనగా లారీ ఓనర్స్ స్ట్రైక్
- ఓవర్ లోడ్ పై కలెక్టర్, ఎస్పీ స్పెషల్ ఫోకస్
- ఓవర్ లోడ్‌తో మాకే నష్టమంటున్న లారీ ఓనర్స్

అక్షర దర్బార్ ఎఫెక్ట్

05

గత కొన్నేళ్లుగా ఓవర్ లోడ్ పేరుతో ఓ ప్రైవేట్ కంపెనీ నిర్వహిస్తున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామం కేంద్రంగా నడుస్తున్న బొగ్గు ఓవర్ లోడ్ దందాకు కొంతమేర తెరపడినట్లయ్యింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్‌ఖరే లు అక్షర దర్బార్ లో వచ్చిన ఓవర్ లోడ్ బొగ్గు రవాణా కథనాలపై స్పందించారు. రోడ్లు, బ్రిడ్జిలు ధ్వంసమవ్వడం, ప్రజలు ఇబ్బందులు పడుతున్న తీరు అక్షర దర్బార్ ద్వారా వారి దృష్టికి చేరింది. దీంతో బొగ్గు ఓవర్ లోడ్ రవాణాను సహించేది లేదంటూ సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్, ఎస్పీ కిరణ్ ఖరేలు చర్యలు చేపట్టారు. – దిశ, కాటారం

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రిక్రూట్ కలెక్షన్

- లష్కర్, హెల్పర్ల నియామకాల్లో అక్రమాలు
- ఒక్కో పోస్టుకు రూ. 2 నుంచి రూ. 4 లక్షల వరకు వసూళ్లు !
- ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో ఉన్నతాధికారుల ఇష్టారాజ్యం
- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు లేకుండానే రిక్రూట్‌మెంట్..
- సెలక్షన్ కమిటీ ద్వారా నియామకాల ప్రక్రియ
- కిందిస్థాయి ఉద్యోగులతో ఆఫీసర్ల దందా
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో బయటపడుతున్న అక్రమాల బాగోతం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: నీటి పారుదలశాఖలో ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తు న్నాయి. మొత్తం 1,878 పోస్టులకుగాను 1597 లష్కర్లు, 281 హెల్పర్ల కోసం ప్రభుత్వం నుంచి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. వాస్తవానికి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు అభ్యర్థుల జాబితా తయారు చేసి పంపితే అధి కారులు పరిశీలించి ఆమోద ముద్ర వేసి ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుంది. కానీ, అలాంటిదేమీ లేకుండానే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగించకుండా కొందరు అధికారులు మీడియేటర్ల ద్వారా వసూళ్లకు తెరలేపడం గమనార్హం. చీఫ్ ఇంజినీర్ చైర్మన్‌గా సెలక్షన్ కమిటీ ద్వారా నియామకాల ప్రక్రియ చేపడు తుండగా కమిటీలో కీలకంగా ఉన్న ఉన్నతాధికారులు తమకు అనుకూలంగా ఉన్న ఉద్యోగులను ఏజెంట్లుగా పెట్టుకొని వారితో బేరసారాలు నడుపుతున్నారు. రిటైర్‌మెంట్‌కు దగ్గరున్న కొందరు ఆఫీసర్లు ఇదే అదునుగా భావిస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లు తెలుస్తోంది. డిమాండ్‌ను బట్టి లష్కర్, హెల్పర్ ఒక్కో పోస్టుకు రూ. 2 నుంచి రూ. 4 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు డిపార్ట్‌మెంట్‌లో గుసగుసలు వినిపిస్తు న్నాయి.

కాలువల మీద విధులు.. పంప్ ఆపరేటర్లు..

గ్రామాల్లో నీటి వనరులను కాపాడే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం నీటి పారుదలశాఖలో లష్కర్లు, హెల్పర్ల నియామకాలకు శ్రీకారం చుట్టింది. గతనెల 18న ఆర్థికశాఖ అనుమతి లభించగా.. ఈనెల 2న నోటిఫికేషన్ విడుదలైంది. టెన్త్ పాస్ / ఫెయిల్ అయిన వారందరూ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని నోటి ఫికేషన్‌లో పేర్కొన్నారు. ఎలాంటి అప్లికేషన్ ఫీజు చెల్లిం చాల్సిన అవసరంలేదు. 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, గవర్నమెంట్ రూల్స్ ప్రకారం రిజర్వేషన్స్ వర్తిస్తాయని పేర్కొన్నారు. SC / ST వారికి 5 సంవత్సరాలు, OBC వారికి 03 సంవత్స రాలు, పర్సన్ విత్ డిసేబిలిటీ వారికి 10 సంవత్సరాలు రిజర్వేషన్స్ కల్పించినట్లు జీవోలో పేర్కొన్నారు. సెలక్షన్ కమిటీ ఆధారంగా నియామకాలు చేయనున్నారు. ఎంపికైన వారికి కొద్దికాలం శిక్షణ ఇవ్వనున్నారు. ఆ తర్వాత వారు విధుల్లో చేరాల్సి ఉంటుంది. లష్కర్లు కాలువల మీద విధులు నిర్వహించా ల్సి ఉండగా, హెల్పర్లు పంప్ ఆపరేటర్లుగా పని చేయాల్సి ఉంటుంది.

ఏ జిల్లాలో ఎన్ని..

వరంగల్ ఉమ్మడి జిల్లాలో వరంగల్, ములుగు ఎస్ ఈ పరిధిలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ములుగు ఎస్ ఈ పరిధిలో మొత్తం 118 లష్కర్, 12 హెల్పర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అందులో వరంగల్ 41, ములుగు 52, భూపాలపల్లి 14, మహ బూబాబాద్‌లో 11 లష్కర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా వరంగల్ సీఈ పరిధిలో 161 లష్కర్, 78 హెల్పర్ పోస్టులున్నాయి. సిద్దిపేట లష్కర్ 19, హెల్పర్ 8, సూర్యాపేట లస్కర్ 1, హెల్పర్ 10, భూపా లపల్లిలో లష్కర్ 0, హెల్పర్ 7, హన్మకొండలో లస్కర్ 16, హెల్పర్ 0, జనగామ లష్కర్ 55, హెల్పర్ 35, యాదగిరి లష్కర్ 12, హెల్పర్ 13, మహబూబాబాద్ లష్కర్ 32, హెల్పర్ 4, వరంగల్ లష్కర్ 7, హెల్పర్ 1 పోస్టులు భర్తీచేయనున్నారు. ఎలాంటి రాత పరీక్ష లేకపోవడం, సొంత, లేదా పక్క ఊళ్లోనే పనిచేసే అవకాశం ఉండటంతో ఈ పోస్టులకు డిమాండ్ ఏర్పడింది. దీన్ని అనుకూలంగా మార్చుకున్న నీటిపా రుదల శాఖలోని కొందరు ఉన్నతాధికారులు దళారులను రంగంలోకి దింపి వసూళ్ల దందాకు తెరలేపడం డిపార్ట్‌మెంట్లో చర్చనీయాంశమవుతోంది.

బార్డర్‌లో హైటెన్షన్!

- ఈనెల 9న రాష్ట్ర బంద్ కు మావోయిస్టుల పిలుపు
- చల్పాక ఎన్ కౌంటర్ మృతులను విషమిచ్చి కాల్చి చంపారని ఆరోపణ
- ఎన్ కౌంటర్ కు ప్రభుత్వం, అధికార పార్టీ నేతలదే బాధ్యతని స్పష్టం
- అలర్ట్ గా ఉండాలని మావోయిస్టుల టార్గెట్లు, అధికార పార్టీ నేతలకు పోలీసుల సూచనలు
- ఎల్లుండితో ముగిసిపోనున్న మావోయిస్టుల పీఎల్ జీఏ వార్షికోత్సవాలు

అక్షరదర్బార్, వరంగల్ : తాజా పరిణామాలతో తెలంగాణ, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉత్కంఠ పోటుచేసుకుంది. చల్పాక ఎన్ కౌంటర్, మావోయిస్టుల ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్ జీఏ) వార్షికోత్సవాలు, ఈ నెల 9న రాష్ట్ర బంద్ కు మావోయిస్టుల పిలుపు నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. మావోయిస్టుల టార్గెట్ల జాబితాలో ఉన్న వ్యక్తులతో పాటు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలకు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు. ఈనెల 9 వరకు స్థానికంగా ఉండకపోవడమే మంచిదని కూడా రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఉన్న ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాలోని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలకు పోలీసులు చెబుతున్నట్లు తెలిసింది. ఈ నెల 1న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్ కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందటం, ఈ ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు పార్టీ కీలక నేతలు బద్రు, మధు సహా ఇతర సభ్యులు ఉన్న విషయం తెలిసిందే. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తెలంగాణలో జరిగిన ఎన్ కౌంటర్లలో చల్పాక ఎన్ కౌంటర్ పెద్దదిగా విశ్లేషకులు భావిస్తు న్నారు. ఈ ఎన్ కౌంటర్ పై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు చల్పాక అటవీ ప్రాంతంలో తమ సహచరులను ఏడుగురిని విషమిచ్చి దగ్గర నుంచి కాల్చి చంపారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 2 నుంచి 8 వరకు పీఎల్ జీఏ వార్షికోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. వార్షికోత్స వాలు ప్రారంభం కావడానికి ఒక రోజు ముందే చల్పాక ఎన్ కౌంటర్ జరిగింది. పీఎల్ జీఏ వార్షికోత్సవాలు ఈనెల 8 న ముగిసిపోనున్నాయి. తాజాగా శుక్రవారం సరిహద్దులోని ఛత్తీస్ గడ్ బీజాపూర్ జిల్లాలో శుక్రవారం మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు జవానులు గాయపడినట్లు వార్తలు వచ్చాయి.

ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు

- కాళేశ్వరం నిర్వాసితులకు ఎక్కువ పరిహారం ఇప్పిస్తామనే మాట మర్చిండ్రు
- బీఆర్ఎస్ యుద్ధం చేస్తనే రైతు భరోసా ఇస్తామంటుండ్రు
- సన్న వడ్లకే కాదు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలె
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్, కాటారం : ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని లేదని నిరూపిం చుకునేందుకు పాలకులు అనేక ప్రయత్నాలుఅసలు ప్రజలకు ఏం చేశారో చెప్పి విజయోత్సవాలు చేసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శుక్రవారం కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అర్పించి అనంతరం నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో అసంతృప్తినెలకొందని, ఓ వైపు ప్రజలు తిరుగబడు తుంటే ప్రజల్లో తమపై విశ్వాసం ఉందని చాటిచెప్పుకునేలా సభలు నిర్వహిస్తూ జనాలను తరలిస్తున్నారని ఆయన విమ ర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్టే విద్యార్థులను, యువతను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా 420హామీలకు రూప కల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేసీఆర్ ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వలే దని, తాము అధికారంలోకి వస్తే ఎక్కువ పరిహారం ఇప్పిస్తా మని మానిఫెస్టోలో పొందుపర్చిన మంథని ఎమ్మెల్యే అధికా రంలోకి రాగానే ఆ హామీని మర్చిపోయాడని ఆయన ఎద్దేవా చేశారు. కనీసం భూనిర్వాసితుల ఊసే ఎత్తడం లేదన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీలు లేకుండా చేస్తామని చెప్పి ఈనాడు ఫార్మా సిటీల కోసం స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే రైతుల భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వివరించారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసేందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరిం చడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయప డేది లేదన్నారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో మిర్చి, పత్తితో పాటు రకరకాల పంటలు సాగు చేస్తుంటా రని, అలాంటి వాళ్లకు సైతం బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజల తిరుగుబాటు తప్పదని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమం లో మాజీ జెడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిణి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ రామిళ్ల కిరణ్, నాయకులు జక్కు శ్రావణ్, మమత, తదిత రులు పాల్గొన్నారు.

గిరిజన గురుకులంలో ఆకలి కేకలు..

- వంట వర్కర్లు తక్కువగా ఉండటంతో సమయానికి అందని భోజనం
- వాచ్ మెన్ పని చేసినా తీరని సమస్య...
- కేసముద్రం గిరిజన గురుకులంలో విద్యార్థుల ఇబ్బందులు
- పట్టించుకోని ప్రిన్సిపాల్
- మమ అనిపిస్తున్న టెండర్‌దారుడు

అక్షర దర్బార్,కేసముద్రం : విద్యార్థులకు గురుకులంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆహారం విషయంలో సరిపడా వర్కర్లు లేక.. ఆఖరికి పాఠశాలకు ఉన్న వాచ్‌మెన్ కూడా వంటపనిలో నిమగ్నం కావాల్సిన పరిస్థితి ఏర్పడిన ఘటన.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలోని గిరిజన గురుకులంలో చోటు చేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే... గిరిజన గురుకులంలో గిరిజన బిడ్డలు ఇబ్బందులు పడుతున్నారు.నిబంధనల ప్రకారం గురుకులంలో 8'మంది వంటమనుషులు ఉండాలి. కానీ.. టెండర్ దారుడి నిర్లక్ష్యం,అలసత్వం మూలానా.. గురుకులంలో.. ముగ్గురు నుంచి నలుగురు మాత్రమే పని చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టాల్సిన భోజనాల క్రమపద్ధతి దారి తప్పుతోంది. విద్యార్థులకు మాంసాహారం పెట్టే టైమ్‌లో మటన్ కు బదులు చికెన్ పెడుతున్నారని సరైన రీతిలో మెనూ పాటించడం లేదని విద్యార్థులు చెప్తున్నారు. ఆకరికి విద్యార్థుల సేవకు.. గురుకులంలోని వాచ్‌మెన్ కూడా వర్క్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గిరిజన పాఠశాలలో కనీస సౌకర్యాలు, పరిశుభ్రం లాంటి ఇతరత్రా పనులు చూసుకోవాల్సిన వాచ్ మెన్ ... ఆకరికి వంట పనిలో కూడా పాలుపంచుకోవాల్సి దుస్థితి ఏర్పడింది. కనీస మంది లేని కారణంగా.. బియ్యం కడగడం, కూరగాయలు శుభ్రం చేయడం, వంటసామాగ్రిని పరిశుభ్రం చేయడం లాంటి పనుల్లో అలసత్వం వహిస్తున్నారు. దీని కారణంగా.. ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని గురుకులంలోని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై గురుకుల ప్రిన్సిపాల్ సైతం నిర్లక్ష్యంగానే ఉన్నారని తెలుస్తోంది. విద్యార్థుల ఇక్కట్లు తెలిసి కూడా నేటికి టెండర్ దారుడికి ఒక్క నోటీసు కూడా జారీ చేయలేదు. పై అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లలేదని తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. మరి అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి మరి..

- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

మంద శశికుమార్, బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్

నిబంధనల ప్రకారం విద్యార్థులకు సరిపడా కార్మికులు ఉండాలి. గిరిజన గురుకులంలో నిర్లక్ష్యంగా ఉన్న కాంట్రాక్టర్ ల పై అధికారులు చర్యలు తీసుకోవాలి. లేనియెడల ధర్నాలు రాస్తారోకలు చేయడానికి వెనకాడబోం.స్థానిక ఎమ్మెల్యే స్పందించి చర్యలు చేపట్టాలి...

- అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శూన్యం

చైర్మన్ బొట్టు రమేష్

పలుమార్లు విద్యార్థులు గోసపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన టెండర్ దారులపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోవడం లేదు.80 మంది విద్యార్థులకు ఒక ఒక కార్మికురాలుండాలి.600 మంది విద్యార్థులకు నలుగురు మాత్రమే ఉన్నారు.ప్రిన్సిపల్ కూడా నిర్లక్ష్యంగా ఉండడం బాధాకరం.ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి.

వేగండ్ల కార్తీక్ కు డాక్టరేట్

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మండలంలోని లక్నేపల్లి బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన వేగండ్ల కార్తీక్ కుమార్ నూరుల్ ఇస్లామ్ సెంటర్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ నుండి డాక్టరేట్ పట్టా పొందినట్టు బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్ హరిహరన్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ "క్వా లిటేటివ్ అనాలసిస్ ఫర్ ఎఫ్బిఎంసీ బేస్డ్ మాడులేషన్ స్కీమ్స్ ఇన్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ సిస్టమ్స్" అనే అంశంపై పరిశోధన గ్రంథం ప్రచురించినందుకు డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి డాక్టర్ కార్తీక్ కుమార్ ను సన్మానించారు.

మాట్లాడుతున్న బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ

అక్రమ అరెస్టులను నిలిపివేయాలి

అక్షర దర్బార్, శాయంపేట : బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను నిలిపివేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. అకారణంగా అక్రమ అరెస్టులు చేసి అధికార దాహంతో రేవంత్ రెడ్డి సర్కారు నియంత పోకడలకు పాల్పడుతోందని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. అధికారం ఉంది కదా అని ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే రాబోయే కాలంలో మీ నియంత పోకడలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు బంద్ చేసి ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని హితవుపలికారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మైలారం గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల శ్రీనివాసరెడ్డి పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్ శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గాజ రాజేందర్ శాయంపేట గ్రామ కార్యదర్శి ఎం డి రాజ్ మహమ్మద్ బిఆర్ఎస్ జిల్లా సెక్రటరీ అరికెళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కౌన్సిలర్లకు అవమానం

అక్షర దర్బార్,తొర్రూరు : తొర్రూరు మున్సిపాలిటీలో కొత్త ట్రాక్టర్స్, డోజర్లను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా జరిగిన ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లు ఆహ్వానించకుండా అవమానించారని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు వాపోయారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ కౌన్సిలర్లు నిరసన చేపట్టి కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మారుస్తున్నారని, మున్సిపల్ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, మున్సిపాలిటీ ఎజెండా మీటింగ్ ను బిఆర్ఎస్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు బహిష్కరించడం జరిగిందని, దీంతో సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెళ్లిపోయిందన్నారు. మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లు సొంత నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మండిపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యులు పేర్ల యమున జంపన్న, ధరావత్ సునీత జై సింగ్, కర్నె నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, చకిలేల అలివేణి, తూర్పాటి సంగీత రవి, కోఆప్షన్ సభ్యులు కుర్ర కవిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ బంధువులారా ఏకంకండి

- సంఘీభావ ర్యాలీని విజయవంతం చేయండి
- హిందూ ధర్మపరిరక్షణ సమితి

అక్షర దర్బార్, పరకాల : బంగ్లాదేశ్ లో హిందువులను అత్యంత క్రూరంగా, దుర్మార్గంగా మానప్రాణాలు దోచుకోవడాన్ని తీవ్రంగా నిరసిస్తూ పరకాలలో ఈనెల 7న హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి సంఘీభావ ర్యాలీని నిర్వహించనున్నట్లు హింధూ ధర్మ పరిరక్షణ సమితి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. హిందూ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండలం అప్పలరావుపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డితో కలిసి హరిశ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయి కృష్ణ నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుగుల అశోక్ వడ్డే ఏకంబ్రం రావుల శ్రీనివాస్ బీరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

నర్సకపల్లిలో నివాళులర్పిస్తున్న కోడెపాక భాస్కర్

పరకాలలో నివాళులర్పిస్తున్న సోదా రామక్రిష్ణ

నివాళులర్పిస్తున్న రవిచంద్ర

అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి..

అక్షర దర్బార్, శాయంపేట : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అంబేద్కర్ పేద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం పోరాడారని, ఆయన గొప్ప మానవతావాది అని కొనియాడారు. కార్యక్రమంలో పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి చల్ల చక్రపాణి, చిందం రవి, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి : టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని టీపీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ పట్టణంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి న్యాయశాఖ మంత్రిగా పని చేసిన అంబేద్కర్ ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ ఇతర వెనుకబడిన వర్గాల ఉద్ధరణ కోసం పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, అడ్వకేట్ ఏ జి పి బండి శివకుమార్, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, పోలిశెట్టి భాను ప్రకాష్,కక్కెర్ల నాగయ్య, ఎండి అన్వర్, ఎస్కె షబ్బీర్, ఎండి హమీద్,ఎండీ అఫ్జల్, ఎస్డీ షఫీక్,ఎస్కె పాషా,తదితరులు పాల్గొన్నారు.

బహుజన భాస్కరుడు అంబేద్కర్ : రవిచంద్ర జర్నలిస్టు

అక్షర దర్బార్, కేసముద్రం : బహుజన భాస్కరుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జర్నలిస్ట్ రవిచంద్ర అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు.

పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : పరకాల ఆర్టీసీ డిపోలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సోదా రామకృష్ణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డి యం రవిచంద్ర , ఆర్టీసీ ఎస్.టి.ఐ కృష్ణకుమారి, ఆర్టీసీ ఎంఎఫ్ రాజశ్రీ , ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆర్టీసీ యూనియన్ అధ్యక్షులు ఎల్. గోవర్ధన్ నాయక్, యూనియన్ సెక్రటరీ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, చీఫ్ అడ్వైజర్ సూరయ్య, ట్రెజరర్ సునీత, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్

హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం

ఆర్మడ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పోలీసు శాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని ఆర్మడ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు. ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ శ్రీవివాస్ హాజరయి మాట్లాడారు. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డులు అందిస్తున్న సేవలు కొనియాడదగినవని అన్నారు. విధినిర్వహణలో హోంగార్డ్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతయుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తమ కుటుంబ పరిరక్షణ కూడా చూసుకోవాలని హోంగార్డులకు సూచించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, రత్నం, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, హోంగార్డులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న హోంగార్డులు

కవితకు నేషనల్ ఫెలోషిప్ అవార్డు

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ కుమార్ పల్లికి చెందిన సామాజికవేత్త, బీసీ ఉద్యమ నాయకురాలు కత్తుల కవితను 2024 సంవత్సరానికి సావిత్రి బాయి పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేసినట్లు న్యూఢిల్లీకి చెందిన జాతీయ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎస్ సుమనాక్షర్ శుక్రవారం వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ 40వ జాతీయ కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి కవితను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 8న న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో కవితకు ఈ అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అవార్డుకి ఎంపికైన కవిత ఈ సందర్భంగా తన ఎంపికకు సహకరించిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జితేందర్ మనుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ జాతీయ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని, మహిళలు బహుజనుల పక్షాన ఉద్యమాలు చేస్తూ సమాజంలో అంతరాల తొలగింపునకు త్రికరణ శుద్ధితో బాధ్యతను నెరవేరుస్తానని అన్నారు.

అవినీతిని వ్యతిరేకించాలి

- సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి నిర్వహిస్తున్న అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కాలేజీ నుంచి హనుమకొండ చౌరస్తా వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి దశ నుంచి అవినీతిని వ్యతిరేకించాలని, లంచం తీసుకోవడం, ఇవ్వడం నేరమని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్ స్పెక్టర్ సట్ల రాజుతో పాటు కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీహరిని కలిసిన వాల్మీకి కులస్తులు

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ కనకదుర్గ కాలనీలో స్టేషన్ ఘణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం మల్కాపూర్ వాల్మీకి కులస్తులు కలిశారు. ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అసెంబ్లీలో ఎస్టీ సాధనపై మాట్లాడాలని కోరారు. ఈ మేరకు శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్కాపూర్ గ్రామంలోని వాల్మీకి దేవస్థాన ప్రహరీ గోడ నిర్మిస్తామని గతంలో హామీ ఇచ్చిన విషయాన్ని కడియం దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన హయాంలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డితో పాటు భోగి రాజయ్య, పెనుకుల రాజయ్య, పసుల వెంకటేష్, బలంతుల కిషన్, భోగి మోహన్, బెరుగు భరత్, పెనుకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్

అక్షరదర్బార్, మహబూబాబాద్: గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటి నెరవేర్చుతూ ఇప్పటికే అన్ని రంగాల సంక్షేమం కోసం రూ.60 వేల కోట్ల ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని టీపీసీసీ అధికార ప్రతినిధి, మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి బండి సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. 2023 డిసెంబర్ 7న ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి రబీ సీజన్ లో మొదటి ఆరు నెలలకు రూ.7600 కోట్లు జమ చేయడం జరిగిందని, రెండో ఆరు నెలలకు దాదాపు 26 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసి మొత్తం రైతంగానికి రూ.28,600 కోట్లు రూపాయలు హెచ్చించి రైతు బిడ్డ అని నిరూపించుకున్నారని సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో రెండు విడుతల రైతుబంధు కింద రూ.14వేల కోట్లు ఇచ్చారు. రైతంగానికి ఏ ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేసిందో మీరే అర్థం చేసుకోవాలని కోరుతున్నానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 80 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారని, 50 లక్షల మంది లబ్ధిదారులకు గృహాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నామని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తూ, పదిలక్షల ఆరోగ్య భీమా, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఉద్యోగాల భర్తీ, యువత నైపుణ్యానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడానికి హైడ్రా, మూసి ప్రక్షాళన, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, ధరణి ప్రక్షాళనతో భూ సమస్యలు పరిష్కారం, విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం, సచివాలయంలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు ద్వారా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుండగా ప్రతిపక్షాలు ఓర్వలేక నేల విడిచి సాము చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నాయని మండిపడ్డారు.

బొగ్గు రవాణా బంద్..!

- తీరుపై నిరసనగా లారీ ఓనర్స్ స్ట్రైక్
- ఓవర్ లోడ్ పై కలెక్టర్, ఎస్పీ స్పెషల్ ఫోకస్
- ఓవర్ లోడ్తో మాకే నష్టమంటున్న లారీ ఓనర్స్
- న్యాయమైన రేటు కట్టించాలంటూ సమ్మెకు పిలుపు
- కాంట్రాక్టర్ల బొగ్గు లారీల అడ్డగింత
- తాడిచర్ల టూ జెన్ కోకు బొగ్గు రవాణా నిలిపివేత
- ఫలించిన 'అక్షరదర్బార్' కథనాలు

అక్షర దర్బార్, కాటారం:

గత కొన్నేళ్లుగా ఓవర్ లోడ్ పేరుతో ఓ ప్రైవేట్ కంపెనీ నిర్వహిస్తున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామం కేంద్రంగా నడుస్తున్న బొగ్గు ఓవర్ లోడ్ దందాకు కొంతమేర తెరపడినట్లయ్యింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ఖరే లు అక్షర దర్బార్ లో వచ్చిన ఓవర్ లోడ్ బొగ్గు రవాణా కథనాలపై స్పందించారు.రోడ్లు,బ్రిడ్జిలు ధ్వంసమవ్వడం ,ప్రజలు ఇబ్బందులు పడుతున్న తీరు అక్షర దర్బార్ ద్వారా వారి దృష్టికి చేరింది. దీంతో బొగ్గు ఓవర్ లోడ్ రవాణాను సహించేది లేదంటూ సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరేలు కన్సెంట్రేట్ చేశారు.ఈ క్రమంలో గత ఇరవై రోజులుగా బొగ్గు ఓవర్ లారీలు కేవలం పాసింగ్ తోనే బొగ్గు లారీలు నడుస్తుండగా సదరు కంపెనీ యాజమాన్యానికి, కాంట్రాక్టర్లకు, లోకల్ లారీ ఓనర్స్కు ఎఫెక్ట్ పడినట్లయింది. ఈ నేపథ్యంలో చాలీచాలని కిరాయితో తాడిచర్ల టూ జెన్కోకు బొగ్గుని తరలిస్తున్న స్థానిక లారీ ఓనర్లంతా ఏకమయ్యారు.మా ప్రాంతం నుండి బొగ్గుని తీసుకుపోతుండగా మా లారీలకు న్యాయమైన రేట్ కట్టించేంతవరకు తాము స్ట్రైక్ కు దిగుతున్నామంటూ పిలుపునిచ్చారు.

- న్యాయమైన రేటు కోసమే స్ట్రైక్.

తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి జెన్కో కు బొగ్గుని తరలించడానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఓ ప్రైవేట్ కంపెనీకి అప్పటి ప్రభుత్వం కాంట్రాక్టుని ఇచ్చింది.అయితే అందుకుగానూ సుమారు రోజూ 220 మేర లారీలు అవసరమవుతుండగా సదరు ప్రైవేట్ కంపెనీ తన పలుకుబడిని ఉపయోగించి ఓపెన్ టెండర్ కాకుండా అందుకు విరుద్ధంగా కొత్త దందాకు తెరలేపింది. ఈ క్రమంలో మొదట్లో ఆ కంపెనీకి నచ్చిన ఇద్దరి పలుకుబడి వ్యక్తులకే 2018 సంవత్సరంలో బొగ్గుని తరలించే వర్క్ ను ఇవ్వగా స్థానికంగా పలుకుబడిన ఎమ్మెల్యే స్థాయి బంధువు అందులో వచ్చి చేరడంతో ముగ్గురయ్యారు. ఇలా తమ పలుకుబడిని ఉపయోగించుకున్న రాజకీయ ప్రముఖుల బంధువులు కంపెనీతో కుమ్మక్కై ఒక్కొక్కరిగా వచ్చి చేరగా కాంట్రాక్టర్ల సంఖ్య కాస్తా ఎనిమిది మందికి చేరింది.దీంతో సదరు కంపెనీ రూ.275 తో టన్నుకి ఇస్తామని ఒప్పందం కుదుర్చుకోగా ఒక్కో వ్యక్తికి సుమారు 30 నుండి 40 వరకు లారీలు ఉండడంతో గిట్టుబాటు అవుతుందని ఒప్పుకున్నారు.అయితే మల్హార్ మండలంలో సైతం కొంతమందికి లారీలు ఉండగా మా మండలం నుండే బొగ్గుని తీసుకుపోతున్నారని మా లారీలు కూడా పెట్టుకోవాలంటూ కోరారు. దీంతో మేమే కాంట్రాక్టర్లమని మీకు ఇందులో అవకాశం లేదంటూ జులూం చేయగా సమస్య పెద్దగయ్యేలా ఉందనే మరో కోణంలో ఆలోచించి లోకల్ లారీలను చేర్చుకున్నారు. అయితే కాంట్రాక్టర్లకు టన్నుకి రూ.275 ఉండగా మా కాంట్రాక్టర్ల తరపున మీ లారీలు ఉండాలంటే కేవలం టన్నుకి రూ.240 చొప్పున మాత్రమే చెల్లిస్తామనగా ఏంచేయలేని దీనస్థితిలో ఉన్న లోకల్ లారీ ఓనర్స్ అందుకు ఒప్పుకున్నారు. ఈ లెక్క ప్రకారం తాడిచర్ల టూ జెన్కో కు రోజుకి సుమారు 7200 మేర టన్నుల బొగ్గుని తరలించాల్సింది ఉంటుండగా అందుకు లారీల సంఖ్య పెంచుకోవాల్సిన పరిస్థితులు తలెత్తడంతో సదరు ప్రైవేట్ కంపెనీ ఓవర్ లోడ్ దందాకు తెరలేపి ఉన్న లారీలతోనే ఓవర్ లోడ్ వేయించి రెండు,మూడు ట్రిప్పుల చొప్పున స్టార్ట్ చేసిందనట్లు ఆరోపణలున్నాయి. ఇలా గత కొన్నేళ్లుగా సజావుగా సాగుతున్న క్రమంలో అక్షర దర్బార్ బొగ్గు లారీల ఓవర్ లోడ్ తీరుపై వరుస కథనాలు ప్రచురించడం ఆ తర్వాత అధికారులు స్పందించి ఓవర్ లోడ్ ను బంద్ చేయడం వెనువెంటనే జరిగిపోయింది. దీంతో స్థానిక లారీ ఓనర్స్ పాసింగ్తోనే తమ లారీలు నడపడం వల్ల టన్ను రేటు సరిపోకపోవడం ఓవర్ లోడ్ వల్ల వారి లారీలు కూడా రిపేర్లకు వస్తుండడంతో మాకిదంతా ఎందుకుని న్యాయబద్ధంగానే లారీలను నడిపిస్తామని కాకపోతే తమకు న్యాయమైన రేటుని కట్టించాలంటూ స్ట్రైక్ కు పూనుకున్నారు.ఈ క్రమంలో భూపాలపల్లి,ఇతర ప్రాంతాల నుండి వచ్చే కాంట్రాక్టర్ల లారీలను అడ్డుకుని తమ లోకల్ లారీలకు న్యాయమైన రేట్లని ఫిక్స్ చేయాలని లేనిపక్షంలో బొగ్గుని తరలించేదిలేదని లారీలను అడ్డుకోగా శుక్రవారం తాడిచర్ల టూ జెన్కో వరకు బొగ్గు రవాణా పూర్తిగా నిలిచిపోయింది.

ఓవర్ లోడ్ నివారణపై ఫోకస్

బొగ్గు ఓవర్లోడ్ రవాణాపై అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించగా స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కిరణ్ ఖరే లు కన్సెంట్రేట్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు ఓవర్ లోడ్ ను సహించేది లేదని ఆ దిశగా అధికారులు కట్టడిచేయాలని అన్ని శాఖల అధికారులతో మీటింగ్ పెట్టి మరీ క్లాస్ తీసుకున్నారు. అదే విధంగా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు ఇటీవల కాటారం మండలకేంద్రంలో సైతం డీఎస్పీ రామ్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో ఓవర్ లోడ్,రోడ్డు ప్రమాద విషయాలపై ఆర్టీవో, ఆర్ అండ్ బీ, టీజీఎండీసీ పీవో, తదితర సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటుచేసి నిబంధనల ప్రకారం నడుచుకునేలా చర్యలు తీసుకోవాల్సిందేనంటూ చర్చించుకున్నారు..ఇక బొగ్గు ఓవర్ లోడ్ వ్యవస్థ ను సాగించేది లేదని అధికారులు ఒక్కొక్కరిగా

కంట్రోల్ చేస్తూ తమ విధులని బాధ్యత గా వ్యవహరిస్తున్నారు.దీంతో తాడిచార్ల టూ జెన్కో కు బొగ్గు ఓవర్ లోడ్ అక్రమం రవాణా ను జిల్లా స్థాయి అధికార యంత్రాంగం కట్టడి చేసినట్లుయ్యింది.. మరో వైపు అధికారులు అక్రమాలపై కొరడా ఝులిపిస్తున్న తీరుపై ప్రజానీకం నుండీ అభినందనలు వెలువెత్తుతున్నాయి.

బావిలో గుర్తు తెలియని మృతదేహం

అక్షర దర్బార్, కేసముద్రం : మండలంలోని విలేజ్ కేసముద్రం గ్రామ శివారులో గల ముత్యాలమ్మ గుడి సమీపంలోని బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతుడికి సుమారు 40 ఏళ్లు ఉంటాయని స్థానిక రైతులు చెప్పారు. మృతదేహం గుర్తు పట్టలేని విధంగా ఉందన్నారు.స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నల్లరంగు ప్యాంటు, టీ షర్ట్ ధరించి ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై మురళి ధర్ రాజ్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు కేసముద్రం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.

రెండు రోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. కర్ణాటక తీరం, దాని పరిసర తూర్పు –మధ్య అరేబియన్ సముద్ర ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడన బలహీన పడే అవకాశమున్నట్లు తెలిపింది. బుధవారం ఖమ్మం జిల్లా తల్లాడలో 3 సెంటి మీటర్లు, రంగారెడ్డి జిల్లా మంచాలలో 1 సెంటీ మీటర్ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. వారం రోజులపాటు వాతావరణం దాదాపు సాధారణ స్థితిలో ఉంటుందని, ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని పేర్కొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

చోరీ కేసు వివరాలను వెల్లడిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గూగుల్ ద్వారా

బ్యాంకు సెలక్షన్

- హైదరాబాదులో ఇల్లు అద్దెకు తీసుకొని చోరీకి స్కెచ్
- రెండు రాష్ట్రాలకు చెందిన ఏడుగురు కలిసి ముఠాగా..
- పోలీసులకు చిక్కిన ముగ్గురు దొంగలు.. పరారీలోనే మరో నలుగురు
- రూ.1.80 లక్షల బంగారం, ఓ కారు స్వాధీనం
- రాయపర్తి ఎస్ బీఐ బ్యాంక్ దోపిడీ కేసు చేధించిన పోలీసులు

అక్షరదర్బార్, హనుమకొండ: గత నెల 18వ తేది ఆర్ధరాత్రి వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో దోపిడీకి పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబై లక్షల నాలుగువేల రూపాయల విలువ గల రెండు 2 కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో అర్షాద్ అన్సారీ, షాఖీర్‌ఖాన్ ఆలియాస్ బోలెఖాన్, హిమాన్షు బిగాం చండ్ జాన్వర్ ఉన్నారు. ఈ ముగ్గురు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు. కాగా, మహమ్మద్ నవాబ్ హసన్ (ఉత్తరప్రదేశ్) అక్షయ్ గజానన్ అంబోర్ (మహరాష్ట్ర) సాగర్ భాస్కర్ గోర్ (మహారాష్ట్ర) సాజిద్ ఖాన్ (ఉత్తరప్రదేశ్) రాష్ట్రానికి చెందినవారు.

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో ఉన్న మరో నలుగురు నిందితులు కలిసి ఏడుగురు సభ్యులు ముఠాగా ఏర్పడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల కింద ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుండే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్రలకు చెందిన మిగితా నిందితులతో కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు.

గూగుల్ ద్వారా..

ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించింది. ఆ సమాచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్ .బి.ఐ బ్యాంక్ అనువైనదిగా గుర్తించి చోరీకి సిద్ధపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేదీ అర్ధరాత్రి తెల్లవారితే 19 తారీకున కారులో హైదరాబాద్ నుంచి రాయపర్తి గ్రామ శివారు ప్రాంతానికి చేరుకున్నారు. కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని వెనక్కి తిప్పిపంపారు. అనంతరం మిగితా అరుగురు నిందితులు పంట పొలాల ద్వారా రాయపర్తి కేంద్రంలోని ఎస్ బీఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకున్నారు. బ్యాంక్ కిటీకిని తొలగించి లోనికి చొరబడిన ముఠా సభ్యులు ముందుగా సెక్యూరిటీ అలారంతోపాటు, సీసీ కెమెరాల వైర్లను కట్ చేశారు. ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలాగా వుంచి ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, లోనికి ప్రవేశించారు. తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి మూడు లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13 కోట్ల 61 లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్ లో వదిలి వేయడంతోపాటు అక్కడి నుండి వెళ్ళే ముందు సీసీ కెమెరాలకు సంబంధించిన డివిఆర్ ను ఈ ముఠా ఎత్తికెళ్లింది.

- చోరీ అనంతరం హైదరాబాదుకు..

చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ లో కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకొని చోరీ సోత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19న నిందితులు మూడు బృందాలుగా విడిపోయి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగి వెళ్ళిపోయారు. ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు సీపీ ఆదేశాల మేరకు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీసీఎస్ ఏసీపీ భోజరాజు, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పదికిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయగా గాలింపు చేపట్టారు. అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నారు.

- అభినందనలు

ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సీసీఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహెందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతోపాటు ఎస్‌ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

పోలీసులు రికవరీ చేసిన బంగారు నగలు

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి.

అక్షర దర్బార్, పరకాల : సమసమాజ స్వాప్నికుడు, సమానత్వ హక్కులకై సబ్బండ వర్గాల అభ్యున్నతికై జీవితాన్ని ధారబోసిన భారత రాజ్యాంగ నిర్మాత ,భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నల్లెళ్ళ లింగమూర్తి, కౌన్సిలర్లు దామెర మొగిలి, అడప రాము, శనిగరపు రజినీ నవీన్ , బిఆర్ఎస్ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గోవింద సురేష్ , వార్డు అధ్యక్షులు ఏకు రఘుపతి, బొట్ల నరేష్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శనిగరం శ్రీనివాస్,యూత్ నాయకులు ఇంగిలి వీరేష్ రావు, ఏకు నవీన్, కావటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.